క్లుప్తంగా

లలితానగర్ అధ్యక్షుడిగా చలపతిరెడ్డి

మన్సూరాబాద్‌: ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని లలితానగర్ కాలనీ అధ్యక్షుడిగా కె. చలపతిరెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన కాలనీ సమావేశంలో ఆయనతో పాటు ఉపాధ్యక్షుడిగా వి.కిషన్ రావు, కార్యదర్శిగా డాక్టర్ బి. సురేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కె. అరవింద్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్.నర్సింగ్‌రావు, అశోక్ రెడ్డి, ట్రెజరర్‌గా ఎస్.రవిచంద్రన్, అడ్వయిజరీ సభ్యులుగా జి.బవాజీ నాయుడు, భాస్కరరావును సభ్యులు ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి ఎండీ గఫార్ వెల్లడించారు.

ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోండి


బాక్స్ డ్రెయిన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట: మూసారంబాగ్‌లో బాక్స్ డ్రెయిన్ పనులు జరిగే ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం డివిజన్‌లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల చేపట్టిన బాక్స్ డ్రెయిన్ పనులను పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రధాన రహదారిపై బాక్స్‌డ్రెయిన్ పనుల వల్ల ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా జాగత్తలు పాటించాలని అధికారులకు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనులు పూర్తియ్యే వరకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ ముజీబ్, ఆంజనేయులు, సతీష్, మల్లేష్, తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం


ప్రారంభిస్తున్న ఎస్ఐ సురేందర్

చైతన్యపురి: ఆధ్యాత్మిక విశ్వగురువు శ్రీగురువిశ్వస్ఫూర్తి జన్మదిన ఆరాధనోత్సవాల సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్‌లో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. చైతన్యపురి సబ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా చలివేంద్రంలో తాగునీరు, మజ్జిగ పంపిణీ చేస్తామని నిర్వాహకులు వెంకటస్వామి, కృష్ణ, నరసింహారెడ్డి తెలిపారు.

దళితరత్న అవార్డుల ప్రదానం


అవార్డును అందజేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ తదితరులు

హయత్‌నగర్: మేడే సందర్భంగా హయత్‌నగర్ డివిజన్‌కు చెందిన పలువురికి రాష్ట ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దళితరత్న అవార్డులను అందజేశారు. నగరంలోని మంత్రి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన నీరుడు సాయినాథ్, గుడ్ల మల్లికార్జునరావు, ఎస్.ఆర్ ఈశ్వర్‌లకు పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో నీరుడు శివకుమార్, సంతోష్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన న్యాయవాదుల నిరీక్షణ

రంగారెడ్డి కోర్టులు: తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహకార సంఘం న్యాయవాదుల నూతన సభ్యత్వ నమోదుకు ప్రకటన విడుదల చేసిందని రంగారెడ్డి జిల్లా కోర్టు సంఘం సంచాలకుడు డా.బాచిరెడ్డి శాయిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సహకార సంఘం ఉపాధ్యక్షురాలు సునీత బర్ల మాట్లాడుతూ, సహకార సంఘం సభ్యత్వ నమోదు కోసం న్యాయవాదుల ఎన్నో సంవత్సరాల నిరీక్షణ ఈ ప్రకటన ద్వారా సఫలీకృతమైందన్నారు. సభ్యత్వం వల్ల న్యాయవాదులకు పలు రకాల సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వారన్నారు.

కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్లలో కూరగాయల ధరలు (కిలో... రూపాయల్లో) టమాటా 11, వంకాయ 18, బెండ 32, పచ్చిమిర్చి 50, కాకర 38, బీర 45, క్యాబేజీ 17, ఫ్రెంచిబీన్స్ 75, క్యారెట్ 28, దొండ 15–23, చిక్కుడు 55, గోకర 45, బీట్‌రూట్ 20, క్యాప్సికం 45, ఆలు 20, దోస 17, సార 9, పొట్ల 15, ఉల్లి 14 చామగడ్డ 28. మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.

లక్ష్యాన్ని మించి పన్ను వసూళ్లు



ఎల్‌బీనగర్ జోనల్ కార్యాలయం

ఎల్‌బీనగర్‌: ఆస్తి పన్ను చెల్లింపుదారులకు 5 శాతం రాయితీ ఇస్తూ జీహెచ్ఎంసీ ప్రకటించిన ఎర్లీబర్డ్ పథకానికి ఎల్‌బీన గర్ జోనల్ పరిధిలో అనూహ్య స్పందన లభించింది. ఎర్లీబర్డ్ కింద.రూ.105.68 కోట్ల ఆస్తి పన్ను వసూళ్లు లక్ష్యంగా పెట్టుకోగా, దానిని మించి రూ.109.95 కోట్లు వసూలైంది. ఏప్రిల్ 30తో రాయితీ గడువు ముగియడంతో చివరి రోజున రికార్డు స్థాయిలో పన్నులు చెల్లించారు. ఆదివారం రూ.9.16 కోట్లు వసూలైంది. ఆస్తి పన్ను చెల్లింపు కౌంటర్లు సెలవు రోజుల్లోనూ పని చేయించి అధికారులు తమ లక్ష్యాన్ని చేరుకోగలిగారు.

ఎల్‌బీన గర్ జోనల్‌లో ఎర్లీబర్డ్‌కు అనూహ్య స్పందన

- టార్గెట్ రూ.105.68 కోట్లు
- వసూళ్లు రూ.109.95 కోట్లు

సర్కిళ్ల వారీగా ఆస్తి పన్ను వసూళ్లు ఇలా..

- కాప్రా లక్ష్యం: రూ.24.29 కోట్లు
  వసూళ్లు: రూ.25.51 కోట్లు
- ఉప్పల్ లక్ష్యం: రూ14.50 కోట్లు
  వసూళ్లు: రూ.14.81కోట్లు
- ఎల్‌బీనగర్ సర్కిల్–3
  లక్ష్యం రూ.23.54 కోట్లు
  వసూళ్లు: రూ. 23.95కోట్లు
- ఎల్‌బీనగర్ సర్కిల్– 4
  లక్ష్యం : రూ.20.17 కోట్లు
  వసూళ్లు: రూ. 21.19 కోట్లు
- ఎల్‌బీనగర్ సర్కిల్– 5
  లక్ష్యం : రూ.23.18 కోట్లు
  వసూళ్లు : 24.49 కోట్లు

ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


సుభోదయ కాలనీలోని సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చంపాపేట: డివిజన్ పరిధిలోని శుభోదయ, డిఫెన్స్ కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సు. దీర్‌రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. సోమవారం ఆయన మార్నింగ్ వాక్‌లో భాగంగా వాటర్ వర్క్స్ జీఎం బలరాం రాజుతో కలిసి ఆయా కాలనీలలో పర్యటించారు. దశాబ్దాల తరబడి విస్తరణకు నోచుకోని భూగర్భ డ్రైనేజీ, లో ప్రెషర్ తాగునీటి సరఫరా, చిన్నపాటి వర్షానికే కూలేందుకు సిద్ధంగా ఉన్న పురాతన భవనాలు, పార్కులో కరువైన మూత్రశాలలు వంటి సమస్యలను ఆయన పరిశీలించారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ... త్వరలో ప్రత్యేక నిధులతో శుభోదయ కాలనీలో భూగర్భ డ్రైనేజీ విస్తరణ పనులు చేపట్టడంతోపాటు డిఫెన్స్ కాలనీలోని పార్కులో మూత్రశాలలు ఏర్పాటు చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. రాబోయే వర్షాకాలంలో శిథిలావస్థకు చేరిన పురాతన భవనాలను తొలగించే విషయంలో ఇంటి యజమానులు, కాలనీ వాసులతో చర్చించి ఓ నిర్ణయానికి వస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు నల్లా రఘుమారెడ్డి. సుంకోజు కృష్ణమాచారి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, కొండ యాదగిరి, రోజారెడ్డి, చీర శ్రీనివాస్, అనసూయ, మల్లేష్‌గౌడ్, గోపాల్ ముదిరాజ్, జగదీష్‌గౌడ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

- అధికారులకు ఎమ్మెల్యే బలాల ఆదేశం


అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అధికారులకు ఆదేశించారు. సోమవారం సౌత్‌జోనల్ జడ్‌సీ అశోక్ సామ్రాట్, సర్కిల్–6 డీసీ జయంత్, అధికారులతో అభివృద్ధి పనులపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెండింగ్ పనుల వివరాలను తెలుసుకుని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల రోడ్లు, పార్కుల అభివృద్ధి, డ్రైనేజీ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈఈ ప్రదీప్‌కుమార్, ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

వనవాసీ కల్యాణ్ పరిషత్ సేవలు అభినందనీయం


ఆర్ఎస్ఎస్ జాతీయ నాయకులను సన్మానిస్తున్న సంరెడ్డి సురేందర్‌రెడ్డి

సైదాబాద్: గిరిజనుల కోసం వనవాసీ కల్యాణ్ పరిషత్ ప్రతినిధులు చేస్తున్న సేవలు అభినందనీయమని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరానికి చేరుకున్న ఆర్ఎస్ఎస్‌కు చెందిన జాతీయ వనవాసీ కల్యాణ పరిషత్ సంఘటన మంత్రులు సోమయాజులు, రామచంద్రయ్య సైదాబాద్‌లో సంరెడ్డి సురేందర్‌రెడ్డి నివాసానికి వచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని సంరెడ్డి దంపతులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసీలు బలవంతపు మత మార్పిడులకు గురికాకుండా పరిషత్ ప్రతినిధులు వారిలో చైతన్యం కలిగిస్తున్నారని తెలిపారు.

శ్రీశివరామ క్షేత్రం నూతన కమిటీ ఎన్నిక



లింగోజిగూడ: డివిజన్ పరిధిలోని జానకీ ఎన్‌క్లేవ్ కాలనీలోని శ్రీశివరామ క్షేత్రం నూతన కమిటీ ఎంపిక సోమవారం జరిగింది. కాలనీలో నిర్వహించిన సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసుల సమక్షంలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్‌గా మానుసాని శ్రీనువాసులు, వైస్ చైర్మన్‌గా ఎం.రాంరెడ్డి, కార్యదర్శిగా జులూరి ఈశ్వరయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులుగా నరసింహ స్వామి, జనార్దన్, కోశాధికారిగా కె.వెంకటయ్య, సలహాదారులుగా జీవన్ ,చంద్రశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొత్త కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జీవన్, ఉపాధ్యక్షులు వెంకటయ్య, మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

పార్కుల్లో ఆహ్లాదాన్ని పెంచుతున్నాం


కుద్బిగూడలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

కాచిగూడ: ఖాళీ స్థలాలను పరిరక్షిస్తూ.. ఒక్కోచోట ఒక్కో థీమ్‌తో ఆహ్లాదకరంగా పార్కులను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నేత సునిల్ బిద్లాన్ ఆధ్వర్యంలో కుద్బిగూడలో ఏర్పాటు చేయనున్న మినీ పార్కు పనులను సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆరోగ్యంపై ప్రజల్లో పెరిగిన అవగాహనను దృష్టిలో ఉంచుకుని నడక, వ్యాయామానికి ప్రతి పార్కులో పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటికే థీమ్ పార్కులతో పాటు అన్ని రకాల క్రీడలకు కావాల్సిన మైదానాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ నేతలు బబ్లూ సింగ్, అంటోని తదితరులు పాల్గొన్నారు.

సనాతన ఐక్యత శోభాయాత్ర

కాచిగూడ: సనాతన సంస్థ సంస్థాపకులు సచ్చిదానంత పరబ్రహ్మ పరాత్పర గురు డాక్టర్ జయంత్ ఆఠవలే 81వ జన్మదినోత్సవం సందర్భంగా భాగ్యనగర్‌లో నిర్వహించిన సనాతన ఐక్యత శోభాయాత్ర విజయవంతంగా జరిగింది. శోభాయాత్రలో హిందూ రాష్ట్ర నిర్మాణ సంకల్పం, హిందూ సంస్కృతి, హిందూ ఐక్యత కోసం ప్రదర్శన నిర్వహించారు. కాచిగూడలోని శ్యామ్‌బాబా దేవాలయం వద్ద ధ్వజ పూజతో ప్రారంభమైన శోభాయాత్ర బర్కత్‌పుర సర్కిల్, వైఎంసీ సర్కిల్, కాచిగూడ చౌరస్తా, వీరసావర్కర్ విగ్రహం వద్ద ముగిసింది. సనాతన సంస్థ ప్రచారక్ వినూతా శెట్టి, హిందూ జన జాగృతి సమితి రాష్ట్ర కో– ఆర్డినేటర్ చేతన్ గాడి, గో సేవా అధ్యక్షుడు బాలకృష్ణ గురుస్వామి, కమలేష్ మహరాజ్, బజరంగ్ సేనా, హిందూ వాహిని, జై శ్రీరామ్ సేనా, హిందూ సంఘటన్, సనాతన హిందూ సంఘ్, ఏక్తామంచ్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మీర్‌పేట: రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కేశవరెడ్డి నగర్ ఫీడర్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మీర్‌పేట ఏఈ ఎస్.ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంతిహిల్స్, కేశవరెడ్డినగర్, సిర్లాహిల్స్, మీర్‌పేట పోస్టాఫీసు, సీతాహోమ్స్, టీఎస్ఆర్‌నగర్ కాలనీలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

50 ఏళ్లు దాటిన రజకులకు పింఛన్ ఇవ్వాలి


నియామక పత్రాలు అందజేస్తున్న బ్రహ్మయ్య

లింగోజిగూడ: రజకుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దవూర బ్రహ్మయ్య అన్నారు. సంఘం ఎల్‌బీనగర్ నూతన కమిటీని సోమవారం నాగోలులో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. బ్రహ్మయ్య ముఖ్యఅతిథిగా హాజరై నూతన సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడిన తర్వాత రజకుల సమస్యలు కొంత మేర పరిష్కారమైనప్పటికీ, పూర్తి స్థాయిలో కాలేదని అన్నారు. 50 ఏళ్ల వయసు దాటిన రజకులకు పింఛన్ అందజేయాలని, ప్రతి నియోజకవర్గంలో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ధోబీ పనులను రజకులకే కేటాయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వడినాల మడివేలు, నాయకులు నాంపల్లి శంకర్, నాగిళ్ల పెద్దులు, నరసింహ, గోవింద్, మల్లేష్, ఏకాంబర జూపల్లి రామకృష్ణ, మల్లేష్, శ్రీను, వెంకటేశ్, బాల్‌రాజ్, తిరుపతయ్య, రమేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

బడంగ్‌పేట్: బడంగ్‌పేట్ నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉమామహేశ్వర దేవాలయంలో కన్యకాపరమేశ్వరి దేవీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మేయర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బడంగ్‌పేట్ నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తొనుపునూరి శ్రీనివాస్‌గుప్త, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ల శ్రీనివాస్‌గుప్త, ప్రధాన కార్యదర్శి రామచంద్రమూర్తి, సురేష్‌గుప్త, తేరేటిపల్లి శ్రీనివాస్‌గుప్త, మహిళా సంఘం అధ్యక్షురాలు మంచన లక్ష్మీ తదితరులున్నారు.


కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


హయత్‌నగర్ శారదానగర్‌లో కార్మికులను సన్మానిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి.


బీఎన్‌రెడ్డి నగర్‌లో.. డీసీ మారుతిదివాకర్


కార్మికులకు అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి

ఘనం.. కార్మికోత్సవం

- వాడవాడలా మేడే వేడుకలు
- కార్మిక జెండా రెపరెపలు

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో సోమవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) ను ఘనంగా నిర్వహించారు. జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మార్కెట్లు, ఆర్టీసీ డిపోలు, ఆటోరిక్షా స్టాండ్లు, పలు చౌరస్తాల్లో వేడుకలు జరుపుకున్నారు. కార్మిక సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల సేవలను కొనియాడారు.

హయత్‌నగర్ డివిజన్ రంగనాయకుల గుట్టలో ఏర్పాటు చేసిన మేడే ఉత్సవాల్లో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని కార్మిక జెండాను ఎగురువేసి పలువురికి గుర్తింపు కార్డులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి జీహెచ్ఎంసీ కార్మికులు, ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ కార్మికులకు చీరలు, శాలువాలు పంచిపెట్టారు. బిఎన్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్‌రెడ్డి కార్మికులకు అన్నదానం నిర్వహించారు.

– ఎల్‌బీనగర్/మలక్‌పేట జోన్ల బృందం


చైతన్యపురిలో.. బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు జలంధర్


లింగోజిగూడలో వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


ఎన్‌టీఆర్‌నగర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో...


ఆటోనగర్‌లో.. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్


నాగోలులో .. బీజేపీ నేత చింతల సురేందర్‌యాదవ్


జీహెచ్ఎంసీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి


కొత్తపేట చౌరస్తాలో వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో...


సింగరేణి కాలనీలో... షేక్ మహమూద్, జంగయ్య


ఎల్‌బీనగర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో...